ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి

జోగులాంబ నారాయణపేట

శనివారం 25 అక్టోబర్ 2025 | పేజీలు : 10




# వివాదాస్పద భూమిలో అక్రమ ఇంటి నిర్మాణం

ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నా ముఖ్య మంత్రి పేరు చెబుతూ యదేచ్చగా కొనసాగిస్తున్న ఇంటి నిర్మాణం

పిర్యాదు చేసిన మీన వేషాలు వేస్తున్న అధికారులు

కోర్టు కేసు పెండింగ్‌లో ఉన్న భూమిలో అక్రమ నిర్మాణం

కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పట్టాదారు

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా

# నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

వరి ధాన్యం కొనుగోలుపై శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

## అనుమతులు లేకుండా కొనసాగుతున్న

# వెంచర్ పనులు

**రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ అనుమతులు ఎక్కడ??**

**జాతీయ రహదారికి అనుకొని వెంచర్లో వదలాల్సిన సర్వీస్ రోడ్డు సంగతి ఏంటి??**




జడ్చర్ల, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి

జాతీయ రహదారి నిబంధనలు తుంగలో తొక్కి ఎంచక్కా అనుమతులు పొందేశామంటూ పనులు చేసుకుంటూ వెళ్తున్న వెంచర్ నిర్వాహకులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకెళ్తే జడ్చర్ల మండలంలోని గంగాపూర్ గ్రామ శివారులో సర్వే నెంబర్ 601లో జాతీయ రహదారి 167కు ఆనుకుని నూతన రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటుపై ముసురు కమ్ముకున్నట్టు తెలుస్తోంది. జాతీయ రహదారులకు ఆనుకుని ఏదైనా వాణిజ్య లేదా గృహ నిర్మాణ వెంచర్ అభివృద్ధి చేయాలంటే రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ నేషనల్ హైవేస్ మంత్రిత్వ శాఖ రీజనల్ కార్యాలయం నుంచి అనుమతి పొందాల్సి ఉన్నా, అవేవీ పొందకుండానే మహబూబ్‌నగర్ మూడా కార్యాలయం ద్వారా ఆగస్టు నెలలో అనుమతులు పొందినట్లు విశ్వాసనీయ సమాచారం. నూతన వెంచర్ కంటే ముందే పొందాల్సిన ఈ కీలక అనుమతులను పట్టించుకోకుండా కొందరు ప్రభావవంతుల మద్దతుతోనే పనులు ముందుకు సాగుతున్నాయన్న ఆరోపణలు ప్రజల్లో, కొనుగోలుదారులు భిన్నాభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. జాతీయ రహదారులకు ఆనుకుని వెంచర్లు ఏర్పాటు చేసే సందర్భంలో సర్వీస్ రోడ్డు వదిలి పెట్టడం అనివార్యంగా ఉండగా, తమ వెంచర్‌లో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేస్తే ప్లాట్ల విస్తీర్ణం రూపంలో నష్టమవుతుందని భావించి ఆ నిబంధనను పక్కన పెట్టే ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తుంది. సర్వీస్ రోడ్డు లేకుండా వెంచర్‌లో కమర్షియల్ ప్లాట్లు కొనుగోలు చేసే కస్టమర్లు రేపు తీవ్ర సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉన్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రహదారికి నేరుగా ఎంట్రీ, ఎగ్జిట్ ఉండకపోవడం, భవిష్యత్‌లో హైవే విస్తరణ పనుల్లో భూమి తగ్గుతుండడం వంటి అనేక ఇబ్బందులు కొనుగోలుదారులపై భారం పడే అవకాశాలున్నాయి. సర్వీస్ రోడ్డు వదలడం వల్ల ఇప్పుడు తమకు ఆదాయం తగ్గుతుందని, వెంచర్ నిర్వాహకులు ఇట్టి విషయాలను మభ్యపెట్టి ప్లాట్లు అమ్ముకొని బయటపడేందుకు ప్రయత్నాలు ముమ్మారంగా కొనసాగిస్తున్నారు. పెట్టుబడిదారుల భద్రత, ప్రజా రవాణా సౌకర్యం దృష్ట్యా ఈ విషయాన్ని రోడ్డు రవాణా జాతీయ రహదారి శాఖ, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే పరిగణలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు గట్టిగా కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించి జరిగే ఏర్పాట్లను నిరోధించి, భవిష్యత్ వివాదాలకు తెరదించాలని అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాలకే రాజ్యాధికారం దక్కాలి

రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్



# జాతీయ స్థాయి ఛాలెంజర్ కప్‌లో మెరిసిన మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులు

బహుమతులు ప్రధానం చేసిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా.కే రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)** భీష్మ రాజ్ ఫౌండేషన్ కార్యాలయం, కాశీనాథేశ్వర కాలనీ శాసనపల్లి రోడ్‌లో జాతీయ స్థాయి "22వ ఛాలెంజర్ కప్ 2025" కరాటే పోటీ విజేతలకు బహుమతి ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక కార్యకర్త, భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కే. రాజ్ కుమార్ రెడ్డి విజేత విద్యార్థులకు మెడల్స్ బహుకరించి అభినందించారు. మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీల్లో స్రవంతి, బృంధా, మహేశ్వరి, అభిరామ్ బంగారు పతకాలు గెలుచుకోగా, బవేష్ రజత పతకం, కార్తీక్ కాంస్య పతకం సాధించి తమ కోచ్‌లకు, తల్లిదండ్రులకు గర్వకారణమయ్యారు. ఈ విజయానికి మార్గదర్శకులుగా కేశవ్ మాస్టర్ (కరాటే అకాడమీ), అశోక్ మాస్టర్ (నారాయణపేట) కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా డా. రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "క్రీడలు పిల్లల వ్యక్తిత్వ వికాసానికి పునాది వేస్తాయి. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం ఫౌండేషన్ గర్వకారణం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్‌రాజ్, అశోక్, మహేష్ వంటి సీనియర్ బ్లాక్ బెల్ట్ మాస్టర్లు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాలకే రాజ్యాధికారం దక్కాలి

రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్



**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 24:**తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న ఎస్సీ.ఎస్టీ.బీసీలకు రాజ్యాధికారం దక్కాలని జోగులాంబ గద్వాల జిల్లా లో హరిత హోటల్ లో సమావేశమైన అనంతరం అలంపూర్ జోగులాంబ ఆలయం నుండి అదిలాబాద్ వరకు రథయాత్ర చేపట్టినట్లు మాజీ ఎమ్మెల్సీ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ కళా సహకారం అవుతుందని అనుకుంటే ఒకే కుటుంబం తెలంగాణను లూటీ చేసిందని అన్నారు. సర్వోనాశనం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. ప్రజలు ఆ పార్టీని గద్దెని దింపి కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కించగా కాంగ్రెస్ పార్టీకి చెందినవారు ఊరికి ఐదుగురు లూటీ దారులు తయారై దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం రక్షించుకోవాలంటే ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యతతోనే సాధ్యమన్నారు ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమలలో స్థానికులకే 95 శాతం ఉద్యోగాలు కల్పించేలా చట్టం తేవాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో ఉన్న 28 లక్షల మంది నిరుద్యోగులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వారికి నైపుణ్య శిక్షణను ప్రభుత్వము ఇప్పించాలన్నారు. నిరుద్యోగులు సొంత పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వము ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి ఆదుకోవాలని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీల ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులతోపాటు టి ఆర్ ఎల్ డి రాష్ట్ర నాయకులు మల్లేష్, ముద్దం రిషబ్,జైన్ జానీ, నరసింహారావు,సుధాకర్, బుల్లెట్ వెంకన్న, కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న, గంగారంలో క్షయ వ్యాధి పరీక్షల శిబిరం

-లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 24 ప్రజా జ్యోతి** బిజినపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈనెల 30న, (గురువారం) గంగారంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రత్యేక క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్. శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమాజంలో క్షయవ్యాధి రోగులను గుర్తించుటకు చాతిలో నొప్పి,రెండు వారాలకు మించి దగ్గు రావడం, బరువు తగ్గడం,ఆకలి మందగించడం,శ్వాస తీసుకోవడంలో సమస్య, అలసటవంటి ప్రధాన లక్షయ వ్యాధిలో ఉంటాయని, దగ్గు శ్వాసకోశ వ్యాధులు తీవ్రంగా ఉన్న వారు కూడా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, శిబిరంలో రోగుల నుండి తెమడ సేకరించి సిబి నాట్ పరీక్ష, ఎక్స్-రే తీసి పరీక్షించనున్నట్లు ఆమె తెలిపారు. మండలపరిధిలోని అన్ని గ్రామాల అనుమానిత రోగులు, గిరిజన తండాల వాసులు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని వివరాలకు 9963583207 లో సంప్రదించాలన్నారు.

## సదరం శిబిరాల నిర్వహణకు భవన స్థల పరిశీలన



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 24(ప్రజా జ్యోతి** దివ్యాంగులకోసం ప్రతి నెల నిర్వహించే సదరం శిబిరాల కోసం భవన స్థలాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ దేవ సహాయం,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఓబులేష్ లు పరిశీలించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రస్తుతం వినియోగిస్తున్న గదులు, ఖాళీ స్థలాలను, నర్సింగ్ కళాశాలలోని గదులు, ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంట డిప్యూటీ సూపరింటెండెంట్,ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ వి.శేఖర్, ఉపసంచాలకులు సీజే వసంత్ కుమార్, సూపరింటెండెంట్ మిర్ గాలిబ్ అలీ,డీఆర్డీఓ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసులు, సిబ్బంది సహదేవ్ ఉన్నారు.

## శ్రీహరి సముద్రము పక్కన మొసలి అలజడి.

స్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు భయాందోళన.

మొసలిని బంధించి తీసుకువెళ్లిన ఫారెస్ట్ అధికారులు.



**కొల్లాపూర్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో శ్రీహరి సముద్రం కట్టపైన మొసలి కలహలం. తాళ్లతో కట్టేసిన చేపలు పట్టే జాలర్లు, శ్రీహరి సముద్రం సింగోటం రిజర్వాయర్ కట్టపైన పక్కన ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయము ఉన్నది. ఉదయం నా భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి నిత్యం భక్తులు వచ్చేవారు. ఆ సమయంలోనే, భక్తులకు కనబడినది. శ్రీహరి సముద్రం చెరువు దగ్గర్లో ఉన్న కట్ట పైన మొసలిని చూసిన భక్తులు ఆందోళనకు గురయ్యారు. ఇక్కడ మొసలి ఉన్నది అన్న విషయాన్ని స్థానికులుకు తెలిపారు. మొసలి శ్రీహరి సముద్రము దగ్గరలో ఉన్న కట్టపై ఉంది అని ఫారెస్ట్ అధికారులకు స్థానికులు సమాచారం ఇవ్వగా. ఫారెస్ట్ అధికారులు వచ్చి మొసలిని బంధించి తీసుకువెళ్లారు.

## సరైన ధ్రువపత్రాలు లేనందున లారీ ను స్టేషన్కు తరలించిన పోలీసులు




**(ప్రజా జ్యోతి): అక్టోబర్ /24/10/2025/** కృష్ణ మండలం గుడేబల్లూర్ పరిధిలోని తెలంగాణ 167 కర్ణాటక సరిహద్దులో అక్రమంగా వరి ధాన్యం లారీ మాన్వి రాయచూర్ నుండి మరికల్ రైస్ మిల్లుకు తరలిస్తున్న ఏపీ 03 ఎక్స్ 0951, హుస్సేన్, లారి నీ పట్టుకుని సరైన ధ్రువపత్రాలు లేనందున కృష్ణ పోలీస్ స్టేషన్ కు, తరలించిన చెక్ పోస్ట్ కే నరసింహ బద్రి నాయక్ పోలీసులు. ఇతర అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని కృష్ణ ఎస్ఐ నవీద్ తెలిపారు.

# కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో “ఫ్రైడే

–డ్రైడే కార్యక్రమం.

–ఫ్రైడే –డ్రైడే”రోజు హాస్టల్ శుభ్రం చేసున్న దృశ్యం

**చిన్న బావి, మండలం అక్టోబర్ 24 ప్రజా జ్యోతి** చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామ ఎస్సీ బాలుర హాస్టల్లో శు క్రవారం ఉదయం “ఫ్రైడే –డ్రైడే” కార్యక్రమం కొనసాగింది. హాస్టల్లో, చుట్టూ పరిసరాలలో ఎక్కడ నీళ్లు నిలువకుండా వర్కర్స్ శు భ్రం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పవిత్ర కార్యక్రమం కేవలం శు క్రవారం అనే కాకుండా, ప్రతిరోజూ వర్కర్స్ సహాయంతో శుభ్రం చేయిస్తున్నాము. అందుకే, ఈనాటికి హాస్టల్ విద్యార్థులందరు ఆరోగ్యాంగా, అనందంగా ఉంటూ చక్కగా చదువుకుని పరీక్షలలో మంచి మార్కులు సాధించడం సంతోసించ్చదగ్గ విషయం. అదేవిధంగా ఈరోజు స్కూళ్లలో ఎస్.ఏ 1 పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయి. అన్ని పరీక్షలు ఆలోచించి మంచిగా రాసి,గతంలో మాదిరిగానే మంచి మార్కులు తీసుకురావాలని ఉద్బోదించారు. ఈ పరీక్షలే వచ్చే సంవత్సరం జరిగే వార్షిక పరీక్షలకు నాంది అన్నారు. అదేవిధంగా నేను వీపనగండ్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ తో మాట్లాడి, త్వరలో మన హాస్టల్లో సిపిఆర్ గురించి మాస్టర్ ట్రైనర్, మెడికల్ ఆఫీసర్, వారి సిబ్బందిని పిలిపించి హాస్టల్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని అన్నారు. సిఆర్ పి పై అవగాహన ఉంటే జీవితంలో అకస్మాత్తుగా కొందరికి కార్డియాక్ అరెస్ట్ తో ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిస్తే అలాంటి వారికి ప్రాథమిక చికిత్స అందజేస్తే వారిని ప్రాణాపాయ స్థితినుంచి బయటపడతారని అన్నారు. ఇకముందు కూడా విద్యార్థులందరు ఆరోగ్యం,విద్య పట్ల సమగ్ర అవగాహన కలిగి



ఉండి రేపటి రోజుల్లో ప్రయోజకులై తమ కాళ్ళ మీద తాము నిలబడి కొవ్వొత్తిలా తాను వెలుగుతూ, పదిమందికి వెలుగునివ్వాలి. మిగతా సభ్యసమాజానికి ఆదర్శంగా నిలవాలి అన్నారు. ఈ కార్యక్రమ లో ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు విద్యార్థులు, వర్కర్స్ నరేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు సంపాదనలో పడి తల్లిదండ్రులకు సేవలు చేసే.

మహాభాగ్యానికి కరువైన పుత్రులు.

తల్లిదండ్రుల ఆశీర్వాదం అంటే ఏమిటి?

సంపాదనకు విదేశాలకు పోవడం కంటే,

స్వదేశంలో చిన్న ఉద్యోగం అయిన. తల్లితండ్రులకు స్వేచ్ఛ.



**కొల్లాపూర్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి.** తల్లిదండ్రుల ఆశీర్వాదం మరొక గొప్ప మేలును ప్రభావితం చేస్తుంది. తండ్రి లేక తల్లిని శాశ్విత విశ్వాసంతో, పరిపూర్ణ ప్రేమ మరియు రహస్యంతో ఏకం చేసే పవిత్ర బంధం. తమ పిల్లలను ఆశీర్వదించడానికి ఐకమత్యమయ్యే ఉండాలని ఒకరికొకరు నమ్మకంగా ఉంటారు అని దీవించడమే. తల్లిదండ్రుల దీవెనలు గొప్ప వరం. అనంతరం డబ్బు సంపాదన కు విదేశాలకు పోవటం కంటే స్వదేశంలో చిన్నా ఉద్యోగ మైనా చేసుకుంటూ తల్లీ తండ్రుల ను చూసుకుంటూ బతకడం ఎంతో మేలు. నిన్ను పుట్టించిన నీ తల్లీ తండ్రుల కు సేవా చెయ్యడం అలాగే ఇక్కడే ఉపాధి వెతుక్కొని ఈ దేశంలో ఉంటూ దేశా భక్తి పంచుకోవడం ఎంతో మేలు. ప్రపంచంలో ఎక్కడా లేని మనస్సంతీ, తృప్తి ఈ దేశంలో తప్ప ఎక్కడ దొరకదూ. దేశంను ప్రేమించుమన్నా . మంచి అన్నది పెంచుమన్నా అన్నారు పెద్దలు. డబ్బు సంపాదనలో పడి తల్లిదండ్రులకు సేవలు చేసే మహాభాగానికి కరువైపున పుత్రులు. మన తెలుగు సంస్కృతిని బతికించండి స్వతంత్రం కొరకు ఇంగ్లీష్ బ్రిటిష్ వారిని తరిమి కొట్టి భరతమాత గడ్డ, స్వతంత్రాన్ని సాధించుకున్నా చరిత్ర భారతీయులకు ఉన్నది. అప్పుడే తెలుగు తల్లి సత్తా బ్రిటిష్ వారికి అర్థమైంది. మన భారతదేశంలో మొట్టమొదట పుట్టినది తెలుగు భాష. మా తెలుగు తల్లికి మల్లెపూదండ పాట. జనగణమన అధినాయక జయహే భారత భాగ్య విధాత, అన్నది భారత దేశ సంస్కృతి. భారతదేశ సాంప్రదాయాలను కాపాడండి తల్లిదండ్రులను ఆదరించండి.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

వరి ధాన్యం కొనుగోలు పై శిక్షణా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వానాకాలం సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ధాన్యం కొనుగోలు పై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లు, ఐ కె.పి. ఏ.పి.ఎం.లు, సి సి.లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల మానిటరింగ్ అధికారులు, కార్యదర్శులు, పాయింట్ ఇంచార్జి లు వ్యవసాయ శాఖ ఏ.డి.లు, ఏ. ఈ. ఓ.లు, ఏ. ఓ.లు, రైస్ మిల్లర్ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్న దృష్ట్యా కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లు కొనుగోలు ప్రక్రియలో చేపట్ట వలసిన జాగ్రత్తలు, సూచనలు ఆయా శాఖల అధికారులు తెలిపిన విధంగా తప్పని సరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో నీడ కల్పించేలా టెంట్, త్రాగు నీరు, కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు జిల్లాకు 45 ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ లు వారం రోజుల్లో రానున్నాయని తెలిపారు. రైతులు ఆరబోసి తాలు, లేకుండా నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యం తీసుకువచ్చేలా నాణ్యతా ప్రమాణాల గురించి వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. నాణ్యతా ప్రమాణాలు, నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యం ను మాత్రమే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రంలో ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా రైతులకు నాణ్యత ప్రమాణాలు తేమ శాతం చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుకు కొనుగోలు పత్రం జారీ చేయాలని, కొనుగోలు పత్రం తీసుకున్న రైతులు ఎట్టి పరిస్థితుల్లో మిల్లర్ వద్ద కు వెళ్లవద్దని తెలిపారు. కొనుగోలు పత్రం లో సూచించిన విధంగా మాత్రమే ధాన్యం ఆలస్యం చేయకుండా మిల్లర్ లు దిగుమతి చేసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సీజన్ పూర్తి అయ్యే వరకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, వివిధ శాఖల సిబ్బంది సమన్వయంతో కొనుగోళ్లు ఎటువంటి సమస్యలు లేకుండా పరిస్థితులపై రైతులకు వ్యవసాయ అధికారులు తెలియ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వర్షం లో ధాన్యం తడవకుండా టార్పాలిన్ లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంకు తీసుకు వచ్చిన వెంటనే ఓ.పి.ఎం.ఎస్.లో రైతు వివరాలు అప్ లోడ్ చేయాలని అన్నారు. 18 నుండి 19 వరకు ఉండేలా, ఇతర సూచనలు తెలుపాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు పాల్పడిన, నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా సహకార అధికారి శంకరాచారి, పౌర సరఫరాల సంస్థ డి.ఎం. రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్, జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి, సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# వీపనగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల అకస్మికంగా తనిఖీ



జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి శ్రీ ఎర్ర అంజయ్య.

వీపనగండ్ల, ప్రజా జ్యోతి రిపోర్టర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి శ్రీ ఎర్ర అంజయ్య శుక్రవారం రోజు అకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అకాడమిక్ రిజిస్టర్లను మరియు ఉపాధ్యాయుల బోధనా పనితీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై వారికి హాజరు ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు హాజరైతేనే ఉత్తీర్ణత విద్యార్థులు కళాశాలకు ప్రతిరోజు వస్తేనే హాజరు ఆధారంగా ఫీజులు కట్టించుకోబడతాయి,అలాగే హాల్ టికెట్లు జారీ చేసే అవకాశాలు ఉన్నాయని ఆయన విద్యార్థులకు తెలియజేశారు.తరువాత అధ్యాపక సిబ్బందితో సమావేశమై, ఇంటర్మీడియట్ డైరెక్టర్ ప్రవేశపెట్టిన ఎఫ్



ఆర్ ఎస్, హెచ్ ఆర్ ఎం ఎస్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల నిధులను సరైన రీతిలో వినియోగించి కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అలాగే ప్రతి నెల జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశంలో కళాశాలల పనితీరు, పురోగతి గురించి సమీక్ష జరుగుతుందని కూడా ఆయన వివరించారు. విద్యార్థుల హాజరును ఆధారంగా చేసుకొని ఫలితాలు వస్తాయని, అలాగే అనేక విలువైన సూచనలను చేశారు.ఇటీవల ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనితీరును మరియు దానికి సంబంధించిన రికార్డులను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ శివగౌడ్ అధ్యక్షత వహించగా, ఏజీఎంసి ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ, విద్యార్థి సలహాదారిణి కల్పన అధ్యాపక బృందం మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడలలో రాణించాలి

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 24ప్రజా జ్యోతి** విద్యార్థులు విద్యను అభ్యసించడంతోపాటు క్రీడలలోను రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాగర్ కర్నూలు జిల్లా పెంట్లవెల్లి కేజీబీవీ విద్యార్థిని సంధ్యను కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బాలిక సంధ్యను అభినందించి శాలువాతో సత్కరించారు.హైదరాబాద్‌లో ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు జరిగిన 69వ ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నీ అండర్-19 విభాగంలో సంధ్య అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థిని సంధ్య ను తీర్చిదిద్దిన పిఈటీ రాజేశ్వరిని కలెక్టర్ ప్రశంసించి శాలువాతో సత్కరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు తోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా మానసికంగా,శారీరకంగా దృడంగా ఉంటారని, క్రీడాపోటీలలో గెలుపు ఓటములు సహజమని ఓటమి చెందిన



విద్యార్థులు మరోసారి ప్రయత్నం చేసి విజయం సాధించేందుకు ప్రయత్నించాలని అన్నారు. విద్యార్థులు వివిధ రకాల క్రీడల్లో పాల్గొనేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిరమేష్ కుమార్, కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

జేఏసీ నాయకులు రాజేందర్

ఆర్డీవో కు వినతి పత్రం అందజేసిన బీసీ జేఏసీ నాయకులు

**కల్వకుర్తి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని బీసీ జేఏసీ నాయకులు మేకల రాజేందర్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి బీసీ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ఆర్డీవో జనార్దన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాజకీయ విద్య ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం అమలు చేయాలని లేదంటే బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఏదో విధంగా నిరసన కార్యక్రమం



చేపడతామని వారు తెలిపారు. బీసీ జేఏసీ నాయకులు ఎముక జంగయ్య, తాళ్ల వెంకటయ్య, రకుల్ గౌడ్, బాబీ దేవ్, జమ్ముల శ్రీకాంత్, సురేష్, గణేష్, రామకృష్ణ, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు ను పట్టుకున్న

ఎస్సై కె.రాణి



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. తూముకుంట వాగు నుండి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీపనగండ్ల గ్రామానికి చెందిన బస్వరాజ్ గౌడ్,2 టాక్టర్లు మోహన్ గౌడ్ కు చెందిన నాగర్ల బండ తండాకు చెందిన బలరాం నాయక్ చెందిన ట్రాక్టర్ లు అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నంతో పట్టుకొని ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కి తరలించి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనదారులపై కఠిన చర్యలు

– వెల్దండ ఎస్సై కురుమూర్తి

**వెల్దండ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 24:** వెల్దండ పోలీసు వారు ఎన్ఫోర్స్మెంట్ విధులలో భాగంగా వెల్దండ పోలీస్ స్టేషన్ ముందర నేషనల్ హైవే పై వాహనాలు తనిఖీ చేయుచుండగా, వెల్దండ మండలం ఎంజీ కాలనీ తండా గ్రామానికి చెందిన ఆర్. రవి (వయసు 33 సంవత్సరాలు) అను వ్యక్తి మద్యం సేవించి వాహనము నడుపుతూరాగా అతనిని వెల్దండ పోలీసు వారు ఆపి టెస్ట్ చేయగా, అతను డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో దొరికినాడు. అనంతరం శుక్రవారం నాడు కల్వకుర్తి కోర్టు నందు ప్రవేశపెట్టగా గౌరవ జడ్జి జాడ కావ్య అతనికి ఒక రోజు సాధారణ జైలు శిక్ష మరియు 600/- రూపాయలు జరిమానా విధించారు. కాబట్టి వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకుండా, క్షేమంగా గమ్యానికి చేరుకోవాలని వెల్దండ ఎస్ఐ కురుమూర్తి తెలిపినారు.

## రోడ్డుకు ఇరువైపులా పెరిగి,

ప్రమాదాలకు కారణం అవుతున్న మొక్కలను

తొలగించిన కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్



**వెల్దండ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 24:** వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామం నుండి గ్రామపంచాయతీ పరిధి అయిన గొల్లోనిపల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరగడం వలన రహదారులకు మరియు వాహనదారులకు ఇబ్బందికరంగా మారి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. వాహనదారుల సౌకర్యార్థం వ్యర్థంగా పెరిగిన మొక్కలను గుర్తించి, కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్ తన సొంత డబ్బులతో చెట్లను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోల్లోనిపల్లి గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొనడం జరిగింది.

# వివాదాస్పద భూమిలో అక్రమ ఇంటి నిర్మాణం

ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నా ముఖ్య మంత్రి పేరు చెబుతూ
యదేచ్ఛగా కొనసాగిస్తున్న ఇంటి నిర్మాణం
ఫిర్యాదు చేసిన మీన వేషాలు వేస్తున్న అధికారులు
కోర్టు కేసు పెండింగ్‌లో ఉన్న భూమిలో అక్రమ నిర్మాణం
కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పట్టాదారు



**మహబూబ్ నగర్ అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్‌నగర్ పట్టణంలోని కొత్త చెరువు రోడ్డులో భూమి వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది. సర్వే నంబర్లు 972, 973ల్లో తన పేరుతో పట్టా ఉన్న భూమిపై కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, కొందరు వ్యక్తులు అక్రమంగా నిర్మాణం చేపట్టారని భూస్వామి అప్పన్నపల్లి ఆంజనేయులు కర్వే జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుడు తెలిపిన వివరాల ప్రకారం, తన భూమిపై గొల్ల గోపాల్, గొల్ల గొల్ల బాలరాజు, గొల్ల మల్లేష్, గొల్ల సాగర్ (తండ్రి గొల్ల పకీరన్న) అనే వ్యక్తులు అన్యాయంగా ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని, దీనిపై ఎస్.సి.518/2008, ఓ.ఎస్.64/2017, ఓ.ఎస్.82/2024, డబ్ల్యూ.పి.5046/2025 కేసులు కొనసాగుతున్నాయని తెలిపారు.ఆ భూమిపై కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఉన్నప్పటికీ, గొల్ల మల్లేష్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టారని ఆయన ఆరోపించారు. దీనిపై మున్సిపాలిటీ లేదా సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆంజనేయులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు పిర్యాదు చేసిన వారు మీన వేషాలు వేస్తున్నారని అక్రమ నిర్మాణం చేపడుతున్న గొల్ల మల్లేష్ కుమారుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర పని చేస్తాడని తన పలుకుబడిని ఉపయోగించి వివాదాస్పద భూమిలో అక్రమంగా ఇంటి నిర్మాణం యదేచ్ఛగా కొనసాగిస్తున్నాడని అన్నారు. "కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఎవరైనా చట్టాన్ని లెక్కచేయకుండా నిర్మాణం చేస్తే, చట్టానికి గౌరవం ఎక్కడ?" అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ జరిపి, అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బంజారాల ఆరాధ్య దైవం తుల్జా భవాని మాత

మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్



**కల్వకుర్తి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** బంజారాల ఆరాధ్య దైవం తుల్జా భవాని మాత అని మాజీ జెడ్పీటీసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మించిన తుల్జా భవాని ఆలయంలో తుల్జామాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో వేద పారాయణం, మండప పూజ, ప్రధాన హోమాలు నిర్వహించారు. మంగళ నీరాజనాలతో గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున విగ్రహ ప్రతిష్టను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోజ్య మహారాజ్, మాజీ సర్పంచులు భిక్య నాయక్, హరిచంద్ నాయక్, రాములు నాయక్, డైరెక్టర్ సేవ్య నాయక్, నాయకులు పాండు నాయక్, శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, శీను నాయక్, టిక్ లాల్ నాయక్, నరేష్ నాయక్, జాన్యా నాయక్, రూప్ సింగ్ నాయక్, శీను నాయక్, అంజి, రాజు, రవి, రెడ్యా, బిచ్యా, హరియా, జగన్, చందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్24:**మద్దూరు మండలం నూతన వ్యవసాయ అధికారిగా ఏ.ప్రవీణ్ కుమార్ శు క్రవారం రోజు బాధ్యతలు స్వీకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా నుండి ఇక్కడికి రావడం జరిగిందని, సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలోని మండలానికి విధి నిర్వహణ బాధ్యత నిర్వహించడానికి అవకాశం వచ్చినందుకు తనకు సంతోషంగా ఉందని సంతోషంను వ్యక్తపరుస్తూ,తను గ్రామ వ్యవసాయ అధికారి స్థాయి నుండి మండల వ్యవసాధికారిగా ప్రమోషన్ తో ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు.మండల పరిధిలోని వ్యవసాయ ఉత్పత్తులు పెంచడంతో పాటు ఆధునిక విధానంగా వ్యవసాయం కొనసాగేలా ప్రయత్నం చేస్తానని అలాగే మండల పరిధిలో నకిలీ విత్తనాలు,నకిలీ వ్యవసాయ పిచికారి మందులు అమ్ముతున్నట్టు తెలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకొని షాప్ యొక్క లైసెన్సును రద్దు చేయబడునని ఒక ప్రకటన తెలిపారు.

## హనుమాన్ దేవాలయంలో కార్తీక పూజలు



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 24 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా కార్తీక పూజలు నిర్వహించారు. ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటలకు ఆకాశ దీపోత్సవం, తదుపరి ప్రత్యేక కార్తీక పూజలు, భజనలు రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు అర్చకులు ఎనమండ్ల రాజేశ్వర్ శర్మ తెలిపారు. ఉదయకాలంలో సామూహిక కార్తీక దీపారాధన, సాయంత్రం కార్తీక దీపారాధన, ఆకు పూజల, సింధూర పూజ, శివునికి అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏలిమే ఈశ్వరయ్య, మిడిదొడ్డి పాండు,శివశంకర్, హనుమాన్ భజన మండలి సభ్యులు జంగిటి బుచ్చయ్య, జగన్, వెంకటేశ్వరరావు, చంద్రకళ సరోజ, లక్ష్మి, విద్యావతి తిమ్మాజిపేట రాములు, సత్యమ్మ, లక్ష్మమ్మ, భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారులను పరామర్శించిన ఎమ్మెల్యే యెన్నం

- టపాసులు పేలి నాలుగురు చిన్నారులకు గాయాలు



**మహబూబ్ నగర్ అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ గ్రామీణ మండలం రేగడిగడ్డ తాండాకు చెందిన వసంత్ కుమార్ (6), రుషిక (7), మానస (8), మనోజ్ (6) లు శుక్ర వారం ఉదయం టపాసులు కాల్చే సమయంలో అవి పేలి తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక నాయకుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సాయంత్రం ఆసుపత్రికి వెళ్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు. అనంతరం చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని గూర్చి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలి అని ఆయన తల్లితండ్రులకు సూచించారు. అందుబాటులో మనకు మంచి వైద్యం అందించే వైద్యులు ఉన్నారని ఎలాంటి భయం వద్దని , ఎప్పటికప్పుడు వైద్యుల పర్యవేక్షణలో పిల్లలకు మంచి వైద్యం అందుతుందని ఆయన తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు శ్రీనివాస్ యాదవ్, రమేష్ నాయక్, లక్ష్మణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి కి వచ్చే రోగుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కి వచ్చే రోగుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా డాక్టర్ లు, వైద్య సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సందర్శించి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్, అన్ని విభాగాల డాక్టర్ లతో సమావేశం నిర్వహించి విభాగాల వారీగా సుదీర్ఘంగా స్థమీక్షించారు. జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి చికిత్సకు చుట్టు పక్కల జిల్లాల నుండి కూడా రోగులు వస్తారని, డాక్టర్ లు అంకిత భావంతో వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ఇటీవల జరిగిన సంఘటనలు దొంగ తనాలు, ఎస్.పి.ఎఫ్ సిబ్బంది పని తీరు, వైద్యులు, పారిశుధ్య సిబ్బంది హాజరు, పోస్ట్ మార్టం చేయకుండా పంపించి, తప్పు గ్రహించి మళ్లీ పోస్ట్ మార్టం చేయడం, సిబ్బంది రోగుల నుండి డబ్బులు వసూలు చేయడం తదితర విషయాలపై చర్చించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో మళ్లీ ఇటువంటి సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉంటూ రోగులకు సేవలు అందించాలని అన్నారు. వైద్య సిబ్బంది రోగుల నుండి ఫిర్యాదులు రాకుండా పారదర్శకంగా పనిచేస్తూ వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి లోని అన్ని విభాగాలు వారీగా సమీక్షించారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలో బాలికలకు గైనిక్ సంబంధిత సమస్యలపై నెలకు ఒకసారి స్పెషలిస్ట్ డాక్టర్ లు క్యాంపు లు నిర్వహించాలని సూచించారు. అల్ట్రా సౌండ్, సి.టి.స్కాన్ ద్వారా నిర్వహించిన పరీక్షల వివరాలు తెలుసుకున్నారు. పారిశుధ్య సిబ్బంది హాజరు 170 కి తక్కువ కాకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధులకు రెగ్యులర్ గా హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. డాక్టర్ లు, వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు



కావాలని అన్నారు. కేటరాక్ట్ ఆపరేషన్ క్యాంపులు గురించి సమీక్షించారు. పి.హెచ్.సి.కి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అనుసంధానం తో పని చేయాలని అన్నారు. పి.హెచ్.సి.లలో స్పెషలిస్ట్ డాక్టర్ ల సేవలు గురించి ఆరా తీశారు. ఎంత మంది రోగులు వస్తున్నారు. ఎన్ని సర్జరీ లు జరుగుతున్నాయి ఎంత మందికి ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స అందించారు తదితర విషయాలు సమీక్షించి ఆరోగ్య శ్రీ ద్వారా తక్కువ కేసులు చికిత్స తీసుకున్న విషయం గమనించి ఆరోగ్య శ్రీ ద్వారా ఎక్కువ మంది పేదలకు చికిత్స అందించేలా చూడాలని అన్నారు. తొలుత పాలమూరు రూరల్ మండలం రేగడి గడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో టపాసులు కాల్చి గాయ పడి చికిత్స పొందుతున్న నలుగురు విద్యార్థులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య చికిత్స గురించి డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రంగా అజ్మీరా, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా డ్రగ్స్ అవగాహన వ్యాస రచన పోటీలు

:మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్.

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్ 24:**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ పాఠశాలలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం మరియు వ్యాస రచన పోటీలు ముద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టే దిశగా అవగాహన



అవసరమని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. అంశము: డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండవచ్చు అని అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో అత్యుత్తమ విజేతలను స్టేట్ కాంపిటీషన్ కు పంపించడం జరుగుతుందని ఎసై తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పోలీసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి.

**కొల్లాపూర్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి.** పట్టణ కేంద్రం ఎస్ ఎమ్ ఫంక్షన్ హాల్ లో కోట్ల మధుసూదన్ ఆహ్వానం మేరకు వారి కుమార్తె మానస సంతోష్ కుమార్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.



## సీపీఐ రాష్ట్ర సభ్యులు ఎం.బాలనరసింహ

**నగర్ కర్నూల్: అక్టోబర్ 24 ప్రజా జ్యోతి** కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యం పడకేసిందని, ఇక ప్రైవేటు ఆసుపత్రుల్లో నిలువు దోపిడీ చేస్తూ పేద ప్రజలను తీవ్రంగా దోచుకుంటున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.బాల్ నర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో లక్ష్మణాచారి భవన్ లో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్ నర్సింహ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం రోగాల సీజన్ నడుస్తుందని టైఫాయిడ్, మలేరియా ఇతర రోగాలతో ప్రజలు సతమతమవుతున్నారని జిల్లాలో ఉన్న ప్రజలు ప్రభుత్వాసుపత్రులకు వెళితే సరైన వసతులు లేక రోజులతరబడి వేచి చూసినా వైద్యం అందని ద్రాక్ష గానే మారిందని,ప్రైవేటు ఆసుపత్రికి వెళ్తే ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం నిలువు దోపిడీకి పాల్పడుతున్నారని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందేలా చర్యలు చేపట్టి,ప్రయివేటు ఆసుపత్రుల నిలువు దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా సిపిఐ శతాబ్ది ముగింపు కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని రాష్ట్ర

## సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించే ప్రక్రియను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** ఖరీఫ్ 2024-2025 సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ ఆదేశించారు. శుక్రవారం పానగల్ మండలం, గోపలాపూర్ గ్రామంలోని భాగ్య లక్ష్మి రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖరీఫ్ 2024-2025 సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గోపాల్‌పేట గోడౌన్‌లో ఇప్పటికే నిల్వ ఉంచిన ధాన్యం యొక్క నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. డి సి ఎస్ ఓ కాశి విశ్వనాథ్, డి ఎం జగన్మోహన్ పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

:సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి,(కాడా) వెంకట్ రెడ్డి

మద్దూరు మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది:పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్24:** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని శుక్రవారం రోజు వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి మరియు వెంకట్ రెడ్డి (కడ) శంకుస్థాపన చేశారు.మండల పరిధిలోని ఎక్కామెడ్ గ్రామంలో 50 లక్షలతో ఆంజనేయస్వామి ఆలయం నిర్మాణం,గోకుల్ నగర్ గ్రామంలో 50 లక్షలతో వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణం,అలాగే 50 లక్షల రూపాయలతో నిర్మించిన బంజారా భవనం ప్రారంభోత్సవం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి,మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి,రమేష్ రెడ్డి,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి.

**విజయవంతంగా ముగిసిన అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ సీజన్ - 2.**

**విజేతలకు బహుమతులు అందజేసిన నాయకులు**

**దాతలను ఘనంగా సన్మానించిన నిర్వాహకులు.**



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలో దీపావళి పండుగ, గంగమ్మ జాతర సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 విజయవంతంగా ముగిసిందాని, నిర్వాహకులు తెలిపారు. గత 5 రోజులుగా నిర్వహిస్తున్న టోర్నమెంటులో నువ్వా నేనా అన్నట్టు రసవతరంగా జరిగిన లీగ్ లో వి.ఎం.ఆర్, వర్సెస్ ఆర్.ఎస్.కె జట్లు ఫైనల్ లో తలపడగా చివరకు వీ. ఎం.ఆర్ మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు . గురువారం సాయంత్రం విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి జట్టుకు 15 వేల నగదుతో పాటు, షీల్డ్ అందుకున్నారు. ద్వితీయ బహుమతి ఆర్.ఎస్.కె జట్టుకు 10 వేల రూపాయల నగదుతో పాటు షీల్డ్ లను, ముఖ్య అతిధులు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని, ప్రతి ఒక్కరు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. యువకులు సమిష్టి కృషితో అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ రెండవ సీజన్ ను విజయవంతంగా నిర్వహించినందుకు అభినందించారు. అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ కు సహకరించిన దాతలను నిర్వాహకులు ఘనంగా శాలువతో సన్మానించారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బౌలర్ గా శ్రీరామ్, బెస్ట్ బ్యాట్ మాన్ గా నరేందర్ లు ఎంపికయ్యారు. చాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కరుణాకర్ రెడ్డి, యాదయ్య యాదవ్, డి. కృష్ణయ్య, దయ్యపు రాధాకృష్ణ, మీసాల నాగరాజు, జి. కురుమయ్య, మీసాల డప్పు నాగరాజు, గడ్డల రాముడు, రాజశేఖర్, నరేందర్, అశోక్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావాన్నిపెంపొందించుకోవాలి

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**కల్వకుర్తి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న శ్రీ తుల్జాభవానీ మాతా దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి హాజరైనఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ. దేవాలయాలు మనలో ఆధ్యాత్మికతను పెంపొందించి, శాంతిని అందించే గొప్ప నిలయాలు అని, ఆలయాల అభివృద్ధికి అందరం సహకారం అందించాలని, మన సంస్కృతి సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్తూ, భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని తెలుపుతూ, కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న తుల్జాభవాని మాతా దేవాలయ అభివృద్ధికి తండా వాసుల,స్థానిక నాయకుల కోరిక మేరకు ఆలయ నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ ద్వారా రూ.3,00,000/-మూడు లక్షలతో సహకారం అందించడం జరిగిందని,మొదటి విడతగా ఆలయ నిర్మాణానికి రూ.1,00,000ఒక లక్ష చెక్ రూపకంగా అందించడంతో పాటు రెండో విడతగా ఆలయానికి రూ.2,00,000 రెండు లక్షలతోపెయింటింగ్ పనులు పూర్తి చేయడం జరిగిందని,ఆలయ అభివృద్ధిలో తనను భాగస్వామ్యం చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ,దేవాలయ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మా తండా తుల్జా భవానీ మాత దేవాలయ నిర్మాణానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి అడిగిన వెంటనే స్పందించి ఆలయ అభివృద్ధికి రూ.3,00,000 లతో సహకారం అందించారని,ఇంత త్వరితగతిన పెద్ద మొత్తంలో తోడ్పాటును అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లపుడు రుణపడి ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భిక్య నాయక్, మాజీ ఉప సర్పంచ్ పాండునాయక్, ఆలయ కమిటీ సభ్యులు బిచ్య నాయక్,నర్సింగ్, లక్ష్మణ్, నరేష్, జన్య, రాజు, దేవుల మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యల పరిష్కారానికై అమృత్ 2.0

**అమృత్ 2.0 పథకంతో మున్సిపాలిటీల అభివృద్ధి**

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్**

**జగిత్యాల :** అమృత్ 2.0 పథకం తెలంగాణ లో నీటి సరఫరా, తోపాటు మురుగునీటి వ్యవస్థలను మెరుగుపరచడానికి ఉద్దేశించిన జాతీయ పథకం అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో జెడి.అశ్విని, డిటిసిపీ.ఏడి.జ్యోతి, సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ సమీక్ష సమీవేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూఅటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్ఫ్సర్మేషన్ (ఏఎంఆర్యుటీ) పథకం ద్వారాప్రతి ఇంటికి కుళాయి ద్వారా నిరంతరాయంగా నీటి సరఫరాను అందించాలని, మురుగునీటి శుద్ధి, పారుదల వ్యవస్థలను మెరుగుపర్చి పట్టణ జీవన ప్రమాణాలను పెంపొందించాలనే అమృత్ 2.0 పథకం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సయుక్తంగా అమృత్ 2.0 పథకం ప్రాజెక్ట్ లను నిర్వహిస్తున్నాయిని తెలిపారు.ఈ పథకాన్ని సక్రమంగా వినియోగించుకున్నట్లయితే పచ్చదనం,బహిరంగ ప్రదేశాలను, పార్కులను అభివృద్ధి చెంది పట్టణాల సౌకర్యాల విలువలు పెరుగుతాయాని తెలిపారు.దేశంలోని నగరాలను, పట్టణాలను స్వయం సమృద్ధిగా, నీటి సురక్షిత పట్టణ కేంద్రాలుగా మార్చే దిశగా ఈ పథకం ముందుకు సాగుతుందని తెలిపారు .దాదాపు 500 నగరాల్లో మురుగు నీటిపారుదల, సెప్టేజ్ నిర్వహణ యొక్క సార్వత్రిక కవరేజ్, నీటి వనరుల పునరుజీవనం మరియు పచ్చని ప్రదేశాల అభివృద్ధి వంటి కీలక రంగాలపై దృష్టి సారించగా పట్టణ మౌళిక సదుపాయాలను ఆధునీకరించడం మరియు నీటి భద్రతను పెంచడం అమృత్ 2.0 లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలోగల చెరువులు, నాళాలను సంబంధిత అధికారులను సమన్వ యం

## బాల్య వివాహాలు లేని గ్రామాలుగా మార్చాలి

**:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్ 24:** నారాయణపేట జిల్లాలోని గ్రామాలను బాల్య వివాహా రహితంగా మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, అన్ని లైన్ శాఖలతో కన్వర్జెన్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రెవిన్యూ పంచాయతీ రాజ్ పోలీసు శాఖతో పాటు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని ఐసిడిఎస్, ఐసిపిఎస్, డిహెచ్ఈడబ్ల్యూ, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగాల ఉద్యోగులు సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో బాల్యవివాహాలను పూర్తిగా నివారించాలని కలెక్టర్ ఆదేశించారు. గతేడాది జిల్లాలోని మద్దూరు, దామరగిద్ద ధన్వాడ, మరికల్, ఊట్కూర్, మక్తల్, మాగనూరు, కృష్ణా మండలాల్లో నమోదైన బాల్య వివాహాల కేసుల వివరాలను ఆయా మండలాల అంగన్ వాడీ సూపర్ వైర్ల ను అడిగి, ప్రస్తుతం ఆయా కేసుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఒకరిద్దరు సూపర్ వైజర్లు తమ పరిధిలో నమోదైన కేసుల వివరాలను పూర్తిగా చెప్పక పోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సమావేశాలకు వచ్చేటప్పుడు అన్ని వివరాలతో రావాలని, ఏదో కాలక్షేపానికి వచ్చినట్టు వస్తే ఎలా అని నిలదీశారు. కొన్ని మండలాలలో ఫిర్యాదు చేసినా కేసులు నమోదు చేయక పోవడం పై ఆయా పోలీసు అధికారులను కలెక్టర్ వివరణ కోరారు. సూపర్ వైజర్లు సరైన సమాచారం ఇవ్వకుండా, సరైన పేర్లు రాయకుండా ఫిర్యాదు చేస్తున్నారని, అన్ని వివరాలతో ఫిర్యాదు చేయాలని సూచిస్తే మళ్ళీ పోలీసు స్టేషన్ కు రావడం లేదని ఒకరిద్దరు పోలీసు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని, ఏదో ఒక శాఖ అధికారులు పని చేస్తే సరిపోదని, లైన్ డిపార్ట్ మెంట్ అధికారులందరూ కలిసి పని చేస్తేనే సాధ్యం అవుతుందని ఆమె సూచించారు. బాల్య వివాహాల పై మండల స్థాయిలో పోలీసు అధికారులకు ఇచ్చిన ఫిర్యాదుతో పాటు జిల్లా కేంద్రంలో ఉండే డీఎస్పీ దృష్టికి తీసుకు రావాలని కలెక్టర్ సూపర్ వైజర్ల కు సూచించారు. కాగా అంతకు ముందు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ... గ్రామ, మండల సాయి కమిటీలు తమ తమ పరిధిలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 27 నుంచి 30 వరకు అన్ని మండల కేంద్రాల్లో మండల స్థాయి సమావేశాలు ఏర్పాటుచేసి ఆయా సమావేశాల్లో పూజారులు, సప్లయర్స్, ఫంక్షన్ హాల్ యజమానులు, ఫోటో గ్రాఫర్ లు, సౌండ్ సిస్టమ్ వాళ్ళను పాల్గొనేలా చేయాలన్నారు. బాల్య వివాహాలను చేసినా, ప్రోత్సహించినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయా సమావేశాల్లో వారికి తెలియజేయాలని ఆయన చెప్పారు. అలాగే ఈ నెల 28 నుంచి 30 వరకు అన్ని గ్రామాలలో గ్రామ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. డీ డబ్ల్యూ ఓ శాఖ తరపున విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో గుర్తించిన కొన్ని హాట్ స్పాట్ ల పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో డిఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ.. జిల్లాలోని పోలీసు స్టేషన్ ల వారీగా గత 2023 నుంచి 2025 వరకు నమోదైన బాల్య వివాహాల కేసుల వివరాలు, వాటి పురోగతిని క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, ఆర్డీఓ రామచంద్రనాయక్,డిసిపివో కరిష్మా, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీలు, అంగన్ వాడీ సూపర్ వైజర్లు,, ఐసిపిఎస్, చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.